AP 4PG 5 12 2025 FRIDAY qxp_Layout 1 05-12-2025 05:50 AM Page 2



## పౌర్ణమి సందర్భంగా శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



యాడికి, డిసెంబర్ 4 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి ప్రపత్తులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువ జాముననే ఆలయ ప్రాంగణం అంతా మామిడి తోరణాలు, పూలతో అందంగా అలంకరించారు. తదుపరి సుప్రభాత సేవ, గంగా పూజ అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. నూతన పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి, భక్తిగీతాల నడుమ భజన కార్యక్రమాలు, లలితా సహస్రనామ పఠనం, కుంకుమార్చనలు తదితర ప్రత్యేక సేవలు ఘనంగా జరిగాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## యాడికి సాయిబాబా గుడిలో దత్త జయంతి వేడుకలు



యాడికి, డిసెంబర్ 4 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో దత్త జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు దాదాపు 1000 మందికి పైగా అన్నప్రసాద కార్యక్రమాన్ని సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు పొందారు.

## చందన గ్రామంలో విద్యుత్ వైరు చోరీ

యాడికి, డిసెంబర్ 4 (అనంతప్రభ)
యాడికి మండలము చందన గ్రామంలో వ్యవసాయ బోరు బావులకు అమర్చిన విద్యుత్ వైర్ చోరీకి గురైన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం రాత్రి రైతు మధుసూదన్ పొలంలోని రెండు బోరుబావులకు ఉన్న సుమారు 20 మీటర్ల విద్యుత్ వైరును దొంగలు అపహరించారు. గురువారం ఉదయం మోటార్లు ఆన్ చేయగా పని చేయకపోవడంతో ఘటన బయటపడింది. ఇదే రైతు బోరు వద్ద గతంలో కూడా ఇలాంటి దొంగతనాలు చోటుచేసుకోవడం గమనార్హం. గ్రామంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతుండటంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ పార్వతి దేవి అమ్మవారికి ఘనంగా పౌర్ణమి పూజలు



యాడికి, డిసెంబర్ 4 (అనంతప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కొండ పైన వెలసిన శ్రీ విజయాంబికా సమేత భైరవలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి దేవి అమ్మవారికి మార్గశిర మాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు మొదలైన ప్రత్యేక పూజలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజాది కార్యక్రమాలు అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## యువతను చెడు మార్గం పట్టిస్తున్న గంప్పన్న గౌడ్ లాడ్జ్




అనంతపురం, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ జే గ్రాండ్ లార్జ్ నందు వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక మహిళ ఇద్దరు మగవాళ్లను బుక్కరాయసముద్రం పోలీసులు నిన్న రాత్రి అరెస్ట్ చేయడం జరిగింది. ఈ విషయంపై బుక్కరాయసముద్రం సీఐ మీడియాతో మాట్లాడుతూ జై గ్రాండ్ లాడ్జ్ లో వ్యభిచారం నిర్వహిస్తున్నారు అంటూ ఇన్ఫర్మేషన్ రావడంతో అక్కడికి వెళ్లి ఒక మహిళను ఇద్దరి మగవారిని అరెస్ట్ చేశామంటూ ఆగే వారు ఉపయోగించిన మహేంద్ర తార్ వాహనం కూడా స్వాధీనం చేసుకున్నామని మీడియాకు తెలపడం జరిగింది. ఇదే విషయంపై లార్జ్ ఓనర్ ని ప్రశ్నించగా ఒక మహిళ ఒక మగవారు మాత్రమే రెండు రోజుల నుంచి లాడ్జ్ లో రూమ్ తీసుకున్నారన్నారు.

## ఇరుముడితో 25వ సారి అయ్యప్ప సన్నిధానంకి ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
అనంతపురం కూటమి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇరువైఐదా వ సారి ఇరుముడితో అయ్యప్ప సన్నిధానంకు బయలుదేరారు. నలబై ఒక్కటి వ రోజుల పాటు నియమనిష్టలతో అయ్యప్ప దీక్షలో ఉన్న ఎమ్మెల్యే హైదరాబాద్ లోని శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో ఇరుముడి తీసుకున్నారు. అరుణ్ గురుస్వామి చేతుల మీద ఈ ఇరుముడి కార్యక్రమం జరిగింది. నిన్నటి రోజున శ్రీ ధర్మశాస్త్ర భక్త సమాజంలో మహాపడి పూజ ఎంతో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే కుటుంబసభ్యులతో పాటు అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, సన్నిహితులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన సన్నిహితులతో కలిసి అయ్యప్ప సన్నిధానంకి బయలుదేరారు. ఇప్పటికే ఇరువై నాలుగు సార్లు అయ్యప్ప దీక్ష తీసుకున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు ఇరువైఐదా వ సారి దీక్షలో సన్నిధానంకు వెళ్లారు...

## తాడిపత్రి నియోజవర్గం సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం నూతన కమిటీ






తాడిపత్రి, డిసెంబర్ 4 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం నూతన కమిటీ ఈరోజు గురువారం 4/12/2025 సమాచారం హక్కు చట్టం తాడిపత్రి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హాల్ పక్కన సమాచార హక్కు కార్యాలయంలోసమాచార హక్కు జిల్లా అధ్యక్షులు గౌరవనీయులైన ఏ , హాన్నూ రప్ప , జిల్లా ఉపాధ్యక్షులు కోటిగంటి నబి రసూల్ , అంకె రామలింగయ్య, జిల్లా జనరల్ సెక్రెటరీ హుస్సేన్ పీరా, ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గం సమాచార హక్కు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది
ఈ కమిటీలో తాడిపత్రి అధ్యక్షులుగా టంగుటూరు వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు నగరం బ్రహ్మయ్య ఆచారి గౌరవ సహాయ అధ్యక్షులు కే రామకృష్ణ కార్యనిర్వాహక అధ్యక్షులు డీకే హుస్సేన్ ఉపాధ్యక్షులు కే ఆనందరావు డి దస్తగిరి ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య చారి సంయుక్త కార్యదర్శి రామబ్రహ్మం ఆర్గనైజింగ్ కే నాగేష్ కోశాధికారి వి హుస్సేన్ బి రా సహాయ కార్యదర్శి టి వెంకటేష్ కమిటీ సభ్యులు ఎస్ గోవిందా ఎస్ ఫక్రుద్దీన్ పి రవికుమార్ కమిటీ సభ్యులుగా నియమించడమైనది

## ఎస్ ఎస్ ట్యాంక్ రాస కాలవ దోబీ ఘాటు స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎమ్మార్వో గారికి వినత పత్రం




శింగనమల, డిసెంబర్ 4 (అనంతప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ బుక్కరాయసముద్రం ఎమ్మార్వో మేడమ్ ఆదేశించాడం జరిగింది అప్పుడున్న ఎమ్మార్వో దోబీ ఘాట్ స్థలాన్ని సర్వే చేయించడం జరిగింది ఎస్ ఎస్ ట్యాంక్ రాస కాలవ దోబీ ఘాటు స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎమ్మార్వో గారికి వినత పత్రం ఇవ్వడం జరిగింది అనంతపురం నగరంలో రజక సంఘం వ్రాయునున్న వినతి పత్రం విషయం అనంతపురం సమీపంలో ఉన్న ఎస్ ఎస్ వాటర్ ట్యాంక్ కింద భాగం గల భూమి కబ్జాకి గురి అవుతుంది. కావున వందల మంది కుటుంబాలు మురికి బట్టలు ఉతికి జీవనం సాగిస్తున్నారు దాదాపు 40 సంవత్సరాలు పూర్వం రజకులు విన్నపము మేరకు అప్పటి మిగిలిన భూమి నందు దోబీ ఘాట సర్వే నెంబర్ 703/4 లెటరు మూడు దోబిగాటు ప్రభుత్వం నిర్మించింది కావున రెండు బోర్డులు అక్కడ వేము జీవనం ఉపాధి చేసుకుంటున్నాము అక్కడ ప్రభుత్వం సహకారంతో పెద్ద కమ్యూనిటీ హాలు నిర్మించారు అక్కడ గంగమ్మ దేవాలయం ఈశ్వరుని దేవాలయము నవగ్రహాలు మరియు ఆంజనేయ స్వామి దేవాలయము నాగలకట్ట అక్కడ ఉన్నాయి నిర్మించినది కావున ఎమ్మార్వో దయచేసి ప్రభుత్వం భూమి ఎంత ఉందో అది సర్వే చేయించి లెటర్ ద్వారా రజకులను గుడ్డలు ఆరేసుకోవడానికి
ఉపాధి కోసం పొజిషన్ సర్టిఫికేట్ సర్వే చేసి ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ రజక సంఘం అధ్యక్షుడు బాల వెంకటేశు కార్యదర్శి జయప్ప నాయకులు వీర్నార్ అప్ప రంగనాయకులు సిరాజు పెద్ద నారాయణస్వామి రమేష్ ఆదినారాయణ రాము ఆది నాగలింగ శ్రీరంగకార్యక్రమంలో తదితరులు

## జాతీయ లోక్ అదాలత్ గురించి పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం




అనంత, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, అనంతపురము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశాలతో గురువారం 04-12-2025 వ తేదిన న్యాయ సేవ సదన్, జిల్లా కోర్ట్ ఆవరణంలో అనంతపురము నందు జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురం కార్యదర్శి ఎన్.రాజశేఖర్ డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ గురుంచి పోలీస్ అధికారులతో సమిక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి హాజరు అయినారు. జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ , అనంతపురం కార్యదర్శి ఎన్.రాజశేఖర్హా మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ కే.శ్రీనివాస రావు డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ గురుంచి అనంతపురము జిల్లా పోలీస్ ఉన్నతి అధికారులతో సమిక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమాములో డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ లో రాజి కాబడిన క్రిమినల్ కేసులు , ఎక్సైజు కేసులు అధిక సంఖ్యలో కేసులు రాజి చేయవలెనని, దిర్ఘాకలికంగా పెండింగ్లో వున్నా రాజి కాబడిన క్రిమినల్ కేసులు డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ నందు పరిశ్కరించుకోవాలని కోరారు. డిసెంబర్ 13 వ తేది జరుగు జాతీయ లోక్ అదాలత్ ను దిగ్విజయం చేయవలెనని జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు , అనంతపురం కోరారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా పోలీస్ అధికారులు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు కోర్ట్ కానిస్టేబుల్స్పాల్గొన్నారు.

## క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి



కూడేరు, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని సమగ్ర శిక్ష యందు గత 14 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో క్షేత్రస్థాయిలో మండల వనరుల కేంద్రం మరియు కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ల (సి ఆర్ ఎం టి)సమస్యలు పరిష్కరించాలని మండల విద్యాశాఖ అధికారలను సిఆర్ఎంటి యునైటెడ్ ఫోరం నాయకులు కోరారు. గురువారం నాడు వినతిపత్రం అందజేస్తూ క్లస్టర్ రిజర్వ్ టీచర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ ప్రక్రియలో క్లస్టర్ కోల్పోయిన వారిని ఇతర మండలాలకు మరియు జిల్లాలకు బదిలీ చేయడం సమంజసం కాదని అన్నారు చాలీచాలని వేతనాలతో ఇతర మండలాలకు వెళ్ళి పని చేయడం వలన ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని కనీసం రవాణా భత్య%శీ% సదుపాయం కూడా లేదని ఉద్యోగులందరూ ఆందోళన గురి అవుతున్నారని తక్షణమే అసంబద్ధ బదిలీలను నిలిపివేయాలని కోరారు .క్లస్టర్ కోల్పోయి మిగిలిపోయిన టీచర్లను మండల పరిధిలోని కొనసాగించేలా రాష్ట్ర అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మరియు వారికి మినిమం టైం స్కేల్ ను వర్తింపజేసి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మండల విద్యాశాఖ అధికారులను కోరారు. గత ఆరు సంవత్సరాలగా జీతాలు పెరగకు పోవడంతో దుర్భరమైన బతుకులను భరించాల్సి వస్తుందని వాపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వెంకటరమణ శివప్రసాద్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు ఉజ్జన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



కనగానపల్లి, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండల గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ కరెంటు ఉజ్జన్న గురువారం రోజున తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కనగానపల్లి గ్రామానికి చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ రవి శేఖర్ రెడ్డి



మడకశిర, డిసెంబర్ 4 (అనంత ప్రభ)
ఈరోజు శ్రీ భక్తరపల్లి నరసింహస్వామీ మరియు శ్రీ జిల్లేడుగుంట ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వార్ల ఆశీర్వాదం పొందిన వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ రవి శేఖర్ రెడ్డి వారితో పాటు పట్టణ ఉపాధ్యక్షులు మధు, సర్పంచ్ కరీయన్న, మండల కార్యదర్శి సుధాకర్, పతికుంట విశ్వనాథ్ గౌడ్, జిల్లేడుగుంట మనోహర్, శంకర్ రెడ్డి,పురుషోత్తం, నగేష్, హనుమంతు , నాగ,నరసింహ మూర్తి, మాజీ డీలర్ శీన , రవి ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## మడకశిర నియోజకవర్గం ఏపీజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



మడకశిర, డిసెంబర్ 4 (అనంతప్రభ)
మడకశిర పట్టణంలోని ఆర్ అండ్ బి వసతిగృహంలో గురువారం (ఏపీజేఎఫ్) ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు మహా న్యూస్ స్టాపర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం ఏపీజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసులు(ఎన్టివి), అధ్యక్షుడు వేణుగోపాల్ (బి ఆర్ కే న్యూస్), ఉపాధ్యక్షులుగా నాగరాజు(బిగ్ టీవీ), ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్ (మహా న్యూస్) జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ (సూర్య )కార్యవర్గ సభ్యులుగా మూర్తి(సీవీఆర్) శివకుమార్ (సూర్య ) బోజరాజు (సూర్య )కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ వర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవాలు



మడకశిర, డిసెంబర్ 4 (అనంతప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర మండలం భక్తరహళ్లి లక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవాలు లో భాగంగా ఈరోజు శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం వైభవంగా జరిగాయి...
అశేష భక్తజనం గోవిందనామ స్మరణ నడుమ భక్తరహళ్లి లక్ష్మీనరసింహస్వామి, జిల్లేడుగుంట ఆంజనేయస్వామి బ్రహ్మ రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ,ఉత్సవమూర్తులను భక్తుల సమక్షంలో ఊరేగింపుగా తీసుకువచ్చి రథంలో కొలువుదీర్చారు. పురోహితులు హోమం, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని లాగారు. ఆ సమయంలో భక్తులు బొరుగులు, అరటిపండ్లు రథంపైకి విసిరి భక్తిప్రపత్తులు చాటుకున్నారు. రథం వద్ద ప్రసాదం తీసుకోవడానికి, కొబ్బరి కాయలు కొట్టడానికి భక్తులు పోటీ పడ్డారు. అనంతరం ఆయా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేయించారు. దాతలు భక్తులకు ప్రసాదం పంచిపెట్టి మొక్కులు తీర్చుకున్నారు.

